# FELLOWSHIP

# సహవాసము

## ఉపోద్ఘాతము:

మేము సత్యమును సత్యముగా నమ్మనవారము. మేము కేవలం దేవుని వాక్యమును మాత్రమే ఏమీ కలపకుండా, పరిశుద్ధ వాక్యం నుండి ఏమీ తీసివేయకుండా బోధిస్తున్నాం. ఎప్పుడు మేం సహవాసం గురించి మాట్లాడినా, అంగీకరించువారిని గూర్చి మాకు ఒక ప్రమాదమే, మనం కేవలం వేరుచేయుట, తొలగించుటను గూర్చి ఆలోచిస్తాం. సహవాసము అనునది నిజమైనదని మనం గుర్తించుకోవాలి. అది మనం ముందు భాగములలో స్పష్టముగా చూస్తాం. సహవాసము లోని ఖచ్చితత్వం (బహుశా దాని వివరణ) దేవుని వాక్యం బోధించుదాని యందు అంగికారం, ఐక్యత లేనంతకాలం

"కోయినాన్యా లేక సహవాసం" యొక్క క్రింది పరిశీలనలో ఉన్న విస్తారమైన రుజు పద్ధతులను లేఖనముల ద్వారా సందర్భానుసారంగా పరిశీలిద్దాం.

మొదటిగా, సంఘమని పిలువబడు దానిలో దేవుడు మానవునితో ఐక్యత కల్గియుండు సహవాసమును మనం పరిశీలిద్దాం. మన సహవాసము మొదటిగా తిన్ననైనది, అనగా పరిశుద్ధాత్మ శక్తి వలన మనం దేవునియందు విశ్వాసముంచుదుము. వాక్యం ద్వారా ఏసు విమోచకుడని నేర్చుకున్నాం. ఆయన పాపములకు పరిహారమంతటిని చెల్లించెను, మరియు ఆయన త్యాగపూరిత మరణము మరియు సామర్ధ్యత వలన దేవునితో మనలను ఐక్యపరచెను. మన సహవాసము సమాంతరమైనది కూడా మనం క్రీస్తు యొక్క ఈ లోక వధువైన సంఘములోను భాగమైయున్నాము.

రెండవదిగా, మన సహవాసము బల్ల యొక్క ప్రతిజ్ఞ యందు దగ్గరి సంబంధమును కనుగొనుచున్నది. ప్రభురాత్రి భోజన సహవాసమును గూర్చి పౌలు కొరింథీయులకు వ్రాసిన మాటలను పరిశీలిస్తే, విగ్రహారాధన లోని స్పష్టమైన భేదమును మరియు ఇక్కడ చాలా ప్రత్యేకమైన, మర్మమైన దగ్గరి సంబంధ మున్నది.

మూడవదిగా, సిద్ధాంతములు సమర్పించుటకు, సహవాసం అనునది కేవలం ఒక శ్రావ్యమైన మాట మాత్రమే కాదు. అని క్రియాత్మకంగా కనిపించే సేవాభ్యుదయ సంబంధమైన విషయం సహవాసం అనగా "పంచుకొనుట".

చివరిగా, మన మధ్య సహవాసం అనగా వ్యక్తిగత సంబంధము సువార్తలోని భాగస్వామ్యము, ఆత్మలోపాలు పొందడం.

కృపగల మన దేవుడు ఆయనతో మనకున్న దీవెనకరమైన సహవాసముల సంఘములో పరస్పర సహవాసమును తన వాక్యము ద్వారా బలపరచును గాక అంత్య దినము వరకు ఆయన ఈ సహవాసంలో మనలను భద్రపరచును గాక!

క్రైస్తవ ప్రేమతో బంధించబడిన
మన హృదయబంధము దీవించబడును గాక
రక్త సంబంధమైన మన హృదయముల
సహవాసము దీవించబడును గాక.

## (1) తిననైన మరియు సమాంతర సహవాసము :

"కోయినాన్యా" అను పదమును నామవాచక రూపంలో క్రొత్త నిబంధనలో 19 సార్లు మనం చూడగలం. అది అనేక రకములుగా తర్జుమాచేయబడింది. సహవాసం, ప్రభురాత్రి సంస్కారము, భాగస్వామ్యము, పాలు పంచుకొనుట, పంచుకొనుట, సహకరించుట, భాగము తీసుకొని పాల్గొనుట (ప్రభురాత్రి భోజనం మినహ అని RSV తర్జుమాలు). ప్రభుని రాక కొరకు నిరీక్షిస్తూ, మన క్రైస్తవ సంఘములలో ఎలా ఉండాలో తెలిసికొనుట కొరకు ఈ పదమును గూర్చి మనం ధ్యానించుదాం. అపో.కా 2:42లో లూకా వ్రాసిన విదముగా యెరుషలేమందున్న సంఘము యొక్క సరియైన వివరణను జ్ఞప్తికి తెచ్చుకొనవచ్చు. "వీరు అపోస్తులుల బోధయందును సహవాసమందును రొట్టె విరచుట యందును ప్రార్ధన చేయుట యందునుఎడతెగక యుండిరి."

అన్నిటికంటె మొదటిగా, సహవాసం అనునది క్రియాత్మకమైనది. సహవాసం అనునది కేవలం క్రైస్తవ సంఘములలో "పుస్తకముల మీద" ఒకరి పేరు వ్రాయబడియుండుట కాదు. కేవలం వ్యక్తులుగా మాత్రమే ఎక్కువ కాలం మనతో సహవాసం చేయలేరు కనుక మన సభ్యత్వం నుండి పేర్లు తొలగిస్తాము. కేవలం క్రైస్తవ సంఘములలో ఒక సభ్యునిగా పేరు మాత్రమే ఉండుట పై పైవిషయమే దేవునితోను, ఆయన కుమారునితోను, భూమిమీద ఆయన బిడ్డలతోను సహవాసం కలిగి యుండుట ఆలోచనాత్మకమైన ముఖ్య విషయము, మనము కలిగియుండవలసి సహవాసము కాఫీ గురించి కాదు గాని ఆయన వాక్యమును గూర్చి యెరూషలేంలోని సంఘమునందున్న ప్రజలు స్థిరముగాను అపోస్ధులులు బోధించు దేవుని వ్యామునకు సమర్పించుకొని యున్నారు. వాక్యమును

వినుట లేదు అనగా బక్క చిక్కిన విశ్వాసము అని అర్ధము. మనము ఎంతగా ఆయన లేఖనములను పరిశీలిస్తామో మరియు ఆయనతో మన సహవాసము, ఆయన బిడ్డలతో మన సహవాసం ఎంతగా అభివృద్ధి చెందుతుందో మన విశ్వాసం అంతగా వృద్ధి చెంది బలపరచబడుతుంది. వాక్యం ద్వారా తీసుకొనిన బాప్తీస్మం వలన చాలామంది దేవుని సహవాసం లోనికి ప్రవేశిస్తారు. I కొరింధి 1:9 " మన ప్రభువైన యేసు క్రీస్తు అను తన కుమారుని సహవాసమునకు మిమ్మును పిలిచిన దేవుడు నమ్మతగినవాడు." పరిశుద్ధాత్మ సువార్త ద్వారా నన్ను పిలిచాడు, ఆవిధ వరములతో నన్ను వెలిగించాడు, పవిత్రపరచాడు, నిజమైన విశ్వాసంలో నన్ను నిలిపాడు : ఆ విధంగా భూమిమీద ఉన్న క్రైస్తవ సంఘమంతటినీ ఆయన పిలచుట, సమకూర్చుట, వెలిగించుట మరియు పవిత్ర పరచుట, మరియు ఏసు క్రీస్తు తో నిలిపి నిజమైన విశ్వాసంలో నిలుపుట " ఈ సహవాసం యొక్క ఎంతో ముఖ్యమైన విషయం ఏమనగా, మనం ఆయన కుమారునితో సహవాసం లో నుండుట. ఆయనే మన విశ్వాసమునకు మూలరాయి. మన రక్షణంతయు ఆయన మీదనే ఆధారపడి ఉంది. ఇదంతయు ఏసు కొరకు కానిచో ఇక్కడ సంఘముండదు, విశ్వాసముండదు, నిరీక్షణ యుండదు, ఆయనతో మనకున్న వ్యక్తిగత సంబంధము చాలా ఉన్నతమైనది, మొదటిగా మనం చూద్దాం.

యోహాను మన యొక్క తిన్ననైన మరియు సమాంతరమైన సంబంధమును గూర్చి వ్రాశాడు. I యోహా 1:3 లో మాతో కూడా మీకును సహవాసము కలుగునట్టు మేము చూచిన దాని వినిన దానిని మీకును తెలియజేయు చున్నాము. మన సహవాసమైతే తండ్రితో కూడను ఆయన కుమారుడైన ఏసుక్రీస్తుతో కూడను ఉన్నవి." ఈ నిట్టనిలువు మరియు సమాంతరము కలిసి చాలా అందముగా సిలువను చేశాయి. పరిశుద్ధ ప్రదేశమునకు గుర్తుగా నున్న ఈ సిలువ ప్రభుని బల్ల కార్యక్రమములో ప్రభునితో మనకున్న ఐక్యతా రూపము. యోహాను "మేము బహిరంగముగా ప్రకటించుచున్నాము" అని చెప్పుచున్నాడు. పరిశుద్ధాత్మ ద్వారా ఈ ఐక్యత ఏర్పడినదని సువార్త ద్వారానే ప్రకటించబడుచున్నది.

మరియు ఒకసారి ఆయనతో మనకు సహవాసం ఏర్పడితే మన జీవితాలు మరిపోతాయి. ప్రజలతో మనకున్న సంబంధము కూడా మారిపోతుంది. I యోహను 1:5-7లో " మేమాయన వలన విని మీకు ప్రకటించు వర్తమాన మేమనగా దేవుడు వెలుగైయున్నాడు, ఆయన యందు చీకటి ఎంత మాత్రము లేదు. ఆయనతో కూడ సహవాసము గలవారమని చెప్పుకొని చీకటిలో నడచిన యెడల మనమ బద్ధ మాడచు సత్యమును జరిగింపకుందము అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచిన యెడల, మనము అన్యోన్య సహవాసము గల వారమై యుందుము. అప్పుడు ఆయన కుమారుడైన ఏసు రక్తము ప్రతిపాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును. మరో విధముగా, నీవు నీకుమారుని హత్యచేసి దేవునితో సహవాసం కలిగియుండగలవా? నీవు ఒక వ్యభిచారి యొద్దకు వెళ్ళి వచ్చి ప్రభుని బల్ల యొద్దకు రాగలవా? ఒక పాపము నిరూపించబడిననూ, పశ్చాత్తాప పడకపోతే, అప్పుడు ఆ సహవాసము ప్రశ్నార్థకమౌతుంది. పాపము లోనే ఉండి అంగీకరించకుండా, పశ్చాత్తాపపడకుండా ఒక వ్యక్తి రక్షకునితో సహవాసమును ఎలా కోరుగోగలడు? బలవంతగా ఉండుట వలన ఒకని జీవితంలో ఏసు వలన ఎటువంటి ఉపయోగం ఉండదు మరియు దేవునితోను, ఆయన సంఘముతోను ఉన్న సహవాసం సమసిపోతుంది. మనము వెలుగులో ఉన్నాము లేక చీకటిలో ఉన్న ఏసుక్రీస్తు రక్తమే మన అన్ని పాపముల నుండి శుద్ధులుగా చేయును. కాని శుద్ధి చేయబడుటకు మనం తిరస్కరించవచ్చు. చీకటిలో ఈ పాపకార్యములు చేయుటకు మనం ఇష్టపడిన యెడల, ఆయన క్షమాపణను మనం ప్రక్కన బెట్టవచ్చు.

దేవునితోనూ, మనం పరస్పరంగానూ పాపములను బహిరంగంగా ఒప్పుకొనుట అనునది సహవాసం లోని మరో ముఖ్యవిషయము. I యోహాను 1:8-10- " మనము పాపము లేని వారమని చెప్పుకొనిన యెడల, మనలను మనవే మోసపుచ్చుకుందుము, మరియు మనలో సత్యముండదు. మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగిన వాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును. మనము పాపము చేయలేదని చెప్పుకొనిన యెడల, ఆయనను అబద్ధికునిగా చేయు వారమగుదుము; మరియు ఆయన వాక్యము మనలో ఉండదు". ప్రభువు తోను, ఆయన ప్రజలతోను సహవాసం కలిగి ఉండాలంటే, పాపమును ఖచ్చితంగా అంగీకరించాలి. నిజమైన ఒప్పుదల "నేను పాపము చేసినట్లైతే" లేక "నేను తప్పు చేసినట్లైతే" అనికాదు. దాని గూర్చి "అయితే"లు ఉండవు. అది "నేను పాపము చేశాను కనుక ..........." మరియు నేను పాపము చేసినందువలన "అని సరిగా ఉంటుంది. మనం పాపం ఎలా చేశామో ఒప్పుకోవాలి మరియు పాపము కొరకు మనం సరిగా ఏమి కోరుచున్నాయో తెలియచేయాలి.

పాపం చేశామని మనకు ఎలా తెలుస్తుంది? మనం వాక్యం లోనికి వద్దాం. వాక్యం ద్వారా మన హృదయములలో ప్రకాశించుటకు ఏసు లోకమునకు వెలుగైయున్నాడు ఆయన వాక్యము మన పాదములకు దీపము మరియు మన తప్పుడు అడుగు జాడలను ఎరిగించుటకు మన మార్గమునకు వెలుగైయున్నది. మన జీవితములను పది పరిశుద్ధ ఆజ్ఞలతో కొలచి చూచినప్పుడు మనం బానిసలవలె సాగిలపడ వలసి ఉంటుంది. నేను నడవడి ద్వారా మాటద్వారా;ఆలోచన ద్వారా పాపం చేశానని సాగిలపడవలెను. దేవుని పరిశుద్ధతలో నా చీకటి స్వభావమును స్పష్టముగా చూచుచున్నాను. తన రక్తము చేత మన పాపములన్నిటిని శుద్ధిచేయు ఏసును మన స్వంతం చేసికోగలం. నా ద్వేషమునకు బదులుగా ఆయన ప్రేమ ఉంది. నా బలహీనతకు బదులుగా ఆయన

బలముంది. నాదుష్టత్వమునకు మారుగా ఆయన నీతి ఉంది.

మన జీవితాలలో సువార్త శక్తిని ఎరుగుట అనునది ఈ చివరి విషయమునకు తీసుకొస్తుంది. వాక్యం ద్వారా ఆయనతో సహవాసంలోనికి పిలువబడుట అను దానికి అర్థ శ్రమ, బాధ, మనం వాటిని ఏవిధంగా పరిగణిస్తామో అవి మనల్ని ఆ విధంగానే పరిగస్తాయి. ఆ యజమానికి నీవు మించినవాడవు కావు. ఫిలిప్పీ 3:10 లో "ఏ విధము చేత నైనను మృతులలో నుండి నాకు పునరుత్థానము కలుగవలెనని, ఆయన మరణ విషయములో సమానానుభవము గలవాడనై, ఆయనను ఆయన పునరుత్థాన బలమును ఎరుగునిమిత్తమును, ఆయన శ్రమలలో పాలివాడనగుట యెట్టిదో యెరుగు నిమ్మిమును, సమస్తమును నష్టపరచుకొని వాటిని పెంటతో సమానముగా ఎంచుకొనుచున్నాను." సహవాసంలో ఉండుట అనగా శ్రమ పడుట అని అర్ధము. ఏసు అనుసరింపబడిన రీతిగా, మనం కూడా వాక్యమునకు హత్తుకొని అనుసరించవలెను. ఏసు మరణించిన ఒక బిడ్డను బ్రతికించినప్పుడు హేళన చేయబడ్డాడు. అదే రీతిగా వాక్యం ద్వారా మనం ఉజ్జీవింపబడినప్పుడు హేళన చేయబడుంమని ఊహించవచ్చు. మనం ఆయనతో సహవాసం కలిగి యున్నాం. కనుక మనకు సవాళ్ళు చేయువారందరినీ మనం ఎదుర్కొనగలం. ఆయన జయించాడు గనుక మనమూ జయిస్తాం మరియు మనం ఇప్పటికే ఆయనలో జయించాం శ్రమను మనం స్వాగతించాలి ఎందుకంటే అది మనల్ని ఆయనకు సమీపంగా నడిపిస్తుంది "శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను పరిక్ష నిరీక్షణను కలుగజేయునని ఎరిగి శ్రమలయందును అతిశయపడుదము. ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహింపబడిన పరిశుద్దాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది."

"సహవాసం" అను పదమునకు చెడు గుర్తింపు వస్తే, అది ఎంత విచారకరము అలా కాకూడదు, అన్ని విధాలుగానూ అది యదార్థమైనది. కొన్ని సార్లు మా బోధను గూర్చి క్షమాపణ కోరవలసినట్లుగా ఉంటాం. ఎంత తప్పు. మా బోధలను గూర్చి మే సిగ్గు పడనక్కర లేదు; ఎందుకంటే అవి సూటిగా దేవుని వాక్యం నుండి తీయబడినవి, వాక్యమునందు సహవాసం కొరకు మన పాపమును గూర్చి, రక్షకుని గూర్చి వినుట కొరకు ఆలయమునకు వెళ్తాం, మా సహవాసము నందు రాబోవు వారమునకు వాక్యపు వెలుగులో సరియైన దిశానిర్దేశం పొందుతాం.

మన తండ్రి సింహాసనం ఎదుట
మండుచున్న ప్రార్ధనలను కుమ్మరిద్దాం
మన భయములు, మన నిరీక్షణ, మన లక్ష్యాలు
మన ఓదార్పులు మరియు మన ఆసక్తి ఒకటే.

**II. ప్రభురాత్రి భోజనంను జరిగిచుటలో విగ్రహారాధన నుండి ప్రత్యేక పరచుకొనుట మరియు ఆయనతో ప్రత్యేకమైన సామీప్యతను కల్గియుండుట ఉంది.**

సహవాసమనునది క్రియాత్మకమైనది. ఇప్పటివరకు ఆయన వాక్యమును కుమ్మరించుట అను కార్యము ఆయనతో మన సహవాసమునకు సంబంధించి ఎలా ఉంటుందో మనం చూశాం. ఇక్కడ ప్రభుని బల్ల యొద్ద పాలు పంచుకొనుటలో మన సహవాసం ఎలా ఉంటుందో చూద్దాం. మనం క్రీస్తును వెంబడించుట అనగా విగ్రహమును ఒకేసారి మనం సేవించలేమని చెప్పాడు. మరల " నా పక్షమున ఉండని వాడు నాకు విరోధి మరియు ఎవడు నాతో సమకూడడో వాడు చెదరిపోవును." మనం ఏసుతో కూడ సహవాసంలో ఉన్నట్లయితే, విగ్రహములను పూజంపరాదు. ప్రభువు చేత స్పష్టమైన హద్దు ఏర్పరచబడి ఉంది. ఈ రెంటికీ మధ్య ఉండడమనేది క్రైస్తవునికి వీలు కాదు. పౌలు అధికారికంగా, మరల మరల ఈ విషయమును చెప్పున్నాడు. మీరు అవిశ్వాసులతో విజ్జోడుగా ఉండకుడి, నీతికి దుర్నీతితు ఏమి సాంగత్యము ? వెలుగునకు చీకటితో ఏమి పొత్తు? క్రీస్తునకు బెలియాలు తో ఏమి సంబంధము ? అవిశ్వాసితో విశ్వాసికి పాలెక్కడిది? దేవుని ఆలయమునకు విగ్రహములతో ఏమి పొందిక ? మనము జీవము గల దేవుని ఆలయమై యున్నాము. అందుకు దేవుడీలాగు సెలవిచ్చుచున్నాడు.

నేను వారిలో నివసించి సంచరింతును, నేను వారి
దేవుడునై యుందును వారు నా ప్రజలైయుందురు.
- కావున మీరు వారి మధ్యనుండి బయలు వెడ
ప్రత్యేకంగా ఉండుడి; అపవిత్రమైన దానిని
ముట్టకుడని ప్రభువు చెప్పుచున్నాడు. మరియు
నేను మిమ్మును చేర్చుకుందును, మీకు తండ్రినై
యుందును, మీరు నాకు కుమారులును కుమార్తెలునై
యుందరని సర్వశక్తి గల ప్రభువు చెప్పుచున్నాడు". II కొరిథీ 6:14-18

ఏసు లోకమునకు వెలుగై యున్నాడు. కనుక మనమును వెలుగైయున్నాము. విశ్వాసం ద్వారా ఆయనతో మనము ఐక్యమై ఉన్నాము. కనుక దేవుని కృపచేతనే మనము దేవుని పిల్లల మై యున్నాము. మనకు దేవునితో ఎంత ఆశీర్వాదకరమైన సంబంధం ఉన్నది - ఆయన మనలను తన కుమారులుగా కుమార్తెలుగా పిలుచు చున్నాడు. ఈ సహవాసము మనకు ఐశ్వర్యమై ఉన్నది. ఏ కుటుంబంలో నైనా తల్లి లేక తండ్రితో సంబంధం ఉన్నది. బంధువులతో కూడ సంబంధము ఉంటుంది. అలాగే సంఘములో కూడా ఉంటుంది. కుటుంబ సంబంధములో అంకిత భావం, నమ్మకత్వం కుటుంబం పట్ల ఉంటాయి. అలాగే సంఘములో కూడా మన తండ్రికి ఆయన కుమారునికి నమ్మకంగా భక్తితో ఉండడం అనగా, కుటుంబమునకు అనగా సంఘమునకు పెద్ద అయిన ఆయనను ఎదిరించ కూడదు. ఈ లోకంలోని మూగ విగ్రహములకు వెనుకనున్న దురాత్మలకు క్రీస్తుకు ఉన్న సారూప్యమేమిటి? సారూప్యత లేదు సత్యమునకు అబద్ధములతో సారూప్యం ఉన్నదా? నీతికి, అసమానతతో సారూప్యం ఉన్నదా? ప్రభుని బల్ల యొద్ద కాని లేక మన సహవాసంలోకాని విగ్రహముల నుండి స్పష్టమైన ప్రత్యేకత మరియు ఆయనతో ప్రత్యేకమైన సామీప్యం కుటుంబలో వలె ఉంది - కనుక ఇది దేవుని కుటుంబము.

కొరింథీయులకు విగ్రహములను గూర్చి ఇది మొట్టమొదటి హెచ్చరిక కాదు. పౌలు యొక్క మొదటి ప్రతికలో 10 అధ్యా. 6వ వచనం “వారు ఆశించిన ప్రకారము మనము చెడ్డవాటిని ఆశించకుండునట్లు ఈ సంగతులు మనకు దృష్టాంతములుగా ఉన్నవి; “14వ వచనం ” కాబట్టి నా ప్రియులారా, విగ్రహారాధనకు దూరముగా పారిపొండి.” మధ్యలో ఉండి రెండువైపులా నడచే, రెండు మార్గములలో ప్రయత్నించుచూ ఉండు పాత ఇశ్రాయేలు ప్రాథమిక ఉదాహరణ సీనాయి వద్ద, మోషేకు దేవుడు 10 ఆజ్ఞలు, ఇచ్చుచుండగా, ప్రజలు బంగారు దూడ యొక్క ప్రతిమను ఆరాధించుచుండిరి. తర్వాత 40 సం॥ ఎగుడు - దిగుడు పోరాటం కొనసాగింది.

నిజానికి అది ఇశ్రాయేలు చరిత్ర అంతా కొనసాగింది మరియు అది మనకు హెచ్చరికగా వ్రాయబడింది. ఇంకా మన మధ్య ప్రజలకు ఉమ్మడి దేవుళ్ళు ఉన్నారు. అవి బంగారు తాపడం చేసిన విగ్రహములే కానక్కరలేదు, బహుశా బంగారమే దేవుడు కావచ్చు పూర్వపు పేర్లయిన ‘బాల్’ వంటి వాటితోనే పిలువబడకపోవచ్చు. కాని మన మధ్య ఇంకా విగ్రహములున్నవి. దేవుని ఆరాధన స్థానము నాక్రమించిన సంతోషం అనునది వేరొక విగ్రహము, సౌఖ్యం అనునది ఒక విగ్రగల, దేవుని రాజ్య పని కొరకు మనం చేయాల్సిన కష్టమంతటినీ దొంగిలించి, నిర్లక్ష్య పెట్టేలా చేస్తుంది. గర్వము అనేది ఒక విగ్రహం. అది మనకున్న సహవాసమైన వరములను కుంచించుకు పోయేలా చేసి అవి ఎవరు అను గ్రహించారో ఆయనను మరచిపోయేలా చేస్తుంది.

మరియు మనం బలవంతులమని తలంచకూడదు. ఎంత బలంగా పేరు తలంచాడో గుర్తు తెచ్చుకొండి. “ప్రభువా, ఎన్నడు నిన్ను గూర్చి అభ్యంతపడనని” చెప్పాడు కాని కొన్ని ఘడియల తర్వాత, అతడు ఆయనను గూర్చి 3 సార్లు బొంకాడు, ఒట్టు పెట్టి కూడా బొంకాడు. మరియు ఈ వ్యక్తేత అపోసల్తుల నాయకుడు లాంటి వాడయ్యాడు. ఆ సం॥లన్నీ అతడు ఏసుతో కూడా నడిచాడు అతడు విన్నాడు, చూచాడు. “ తాను నిలుచుచున్నానని తలంచుకొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను.” I కొరింథీ 10 :12 దేవుని హృదయానుసారుడైన దావీదు కూడా పడిపోయాడు.

విగ్రహములను దూరంగా ఉంచమని హెచ్చరించబడినాము కనుక రండి ఇశ్రాయేలీయుల బిడ్డల వలె సణుగుచూ రాకండి. పాపము ఒప్పుకొనుచూ, అంగీకరిస్తూ రండి! నిజమైన పశ్చాత్తాపము అనగా “నేను దొరికిపోయినందుకు బాధగా ఉంది.” అని కాదు కాని దానిని చేసినందుకు నేను చింతిస్తున్నాను. నిజానికి విచారం అనగా అది తప్పు అని నీవు గ్రహించుట మరియు తిరిగి చేయాలని అనుకొనకుండుట. మనము ప్రభుని బల్ల యొద్దకు ఈ విధమైన మనస్సుతోనే అనగా సుంకపు గుత్తదారుని వలె రావలెను “ పాపినైన నన్ను కరుణించుము”. అతని పశ్చాత్తాపము హృదయము నుండి కలిగినది యధార్ధ విషయము.

ఈ ఉద్దేశ్యంతోనే ఆయనతో సహవాసం కొరకు ప్రభుని బల్ల యొద్దకు వస్తాము. మనం దేవునికేదో సహాయం చేస్తున్నట్లు ఆలయంలోని పరిసయ్యని వలె రాకూడదు. మనం ఆశింపదగని ఆయన ప్రేమను పొందుటకు మరియు ఉన్నతమైన సహాయం పొందుటకు వస్తున్నాము. ప్రభుని బల్ల యందు దేవునితో మనం ఐక్యపరచబడుచున్నాము.

ఎంత సామీప్యత ! మనం దీవించు ఆ దీవెనకరమైన పాత్ర క్రీస్తు రక్తములోనికి పాలు పొందుట కాదా! మనం విరచు ఆ రొట్టె క్రీస్తు శరీరంలోనికి పాలు పొందుట కాదా! I కొరింథీ 10:16 ఒక అద్భుతమైన మార్గంలో మనం ప్రభువుతో ఐక్యపరచబడ్డాం. మరియు ఆయనను స్వీకరిస్తున్నాం. ఆయనకు సమీపంగా నుండి వారికి, తమ పాపములన్నిటిని గూర్చి పశ్చాత్తాపడువారికి, ప్రభుని బల్ల కార్యక్రమములో ఏం ఉందో గ్రహించువారికి ఎంత ప్రత్యేకమైన ఆదరణ! మన పాపక్షమాపణ కొరకు ఆయన స్వంత రక్తము, శరీరములలో పాలు పొందుట ఎంత గొప్ప సహాయం! ఆ సంబంధం ఎంత గొప్పదో, అలాగే పశ్చాతాప పడకపోతే మరియు విశ్వాసుల ద్వారా ఆయనతో మన హృదయములు ఐక్యపరచబడక పోతే కలిగే అపాయం కూడా అంతే గొప్పది. విగ్రహముల నుండి ప్రత్యేకతను వివరించిన తర్వాత I కొరింథీ 10వ అధ్యా.లో వలె తగిన విధంగా ప్రభుని బల్ల స్వీకరించుట ఎలాగో గ్రహించాలి. 11వ అధ్యాయంలో పౌలు ప్రభుని బల్ల యొద్దకు వచ్చునప్పుడు మనలను మనం పరీక్షించుకొనవలెనని ఇది ఎంతో నిక్కచ్చియైన విషయమని వివరించాడు.

"కాబట్టి ప్రతి మనుష్యుడు తన్ను తాను పరీక్షించుకొనవలెను, ఆలాగు చేసి ఆ రొట్టెను తిని ఆ పాత్రలోనిది త్రాగవలెను. ప్రభువు శరీరమని వివేచింపక తిని త్రాగువాడు తనకు శిక్షావిధి కలుగుటకే తిని త్రాగుచున్నాడు. ఇందువలననే మీలో అనేకులు బలహీనులును రోగులునై యున్నారు. చాలామంది నిద్రించు చున్నారు. " I కొరింథీ 11:28-30 ఎవరైతే తమ పాపముల నిమిత్తం పశ్చాత్తాపపడతారో మరియు ఎవరైతే దీనత్వముతో పాపక్షమాపణ నిమిత్తం ఆయన మీద ఆధారపడుతారో వారు ప్రభుని బల్ల యొద్దకు రావలెను. నీ బలహీనత నెరిగి ఆయన యొద్దకు వస్తే ఆయనలో నీకు బలం ఉండును. నీకు మరియు ఏసుద్వారా కలుగు నిత్యత్వము నకు మధ్య ఏమీ అడ్డు ఉండదు. నీవు వచ్చి ప్రభుని బల్లలో పాలుపొందితే, మనం కలసి నిలబడుదాం, మోకరించుదాం. "మనమందరం ఆ ఒకటే రొట్టెలో పాలు పుచ్చుకొనుచున్నాము. రొట్టె యొక్కటే కనుక అనేకులమైన మనము ఒక్క శరీరమై యున్నాము. " I కొరిథీ 10 :17 మనం ఆయనలో ఐక్యపరచబడ్డాం. మరియు ప్రభుని బల్ల యొద్దకు సమాంతర మరియు తిన్నని సహవాసమును గమనిస్తాం. ఇంతకు ముందు మనం చూసినట్లుగ మరియు మనం మరలా చూడబోతున్నట్లుగ, సహవాసమనునది క్రియాత్మకమైనదని గమనిస్తాం. పశ్చాత్తాపం ఒప్పుదల, బల్ల యొద్దకు వచ్చుట సం॥ తరబడి కొంతమందిని మనం బల్ల యొద్ద చూడలేక పోవుట ఎంత విచారకరం! పెద్ద వారిలో చూచు క్రమము చిన్న వారిలో లేక పోవుట ఎంత విచారకరం. ఒక వ్యక్తి బలవంతుడని, ప్రభుని బల్ల అవసరం లేదని ఆలోచించ తగునా? ఒక వేళ అలాగైతే గర్వము, ఆత్మ విశ్వాసం మరియు శారీరక బలము కలసి ఒకరి జీవితంలో గుంపుగా వస్తున్నాయన్నమాట ఆ విగ్రహములను ప్రక్కన పడేయండి మరియు నీ బలహీనతలలోను, అవసరతలోను నిన్ను నీవు పరీక్షించుకో పశ్చాత్తాపపడి, దేవునితో ప్రత్యేకమైన అద్భుతమైన సామీప్యత అను  నూతనత్వం లోనికి రండి.

మన దుఃఖములను పరస్పరం పంచుకుందాం
మన భారములను పరస్పరం భరించుదాం
తరచుగా ఒకరికొరకు ఒకరం
కనికరంతో కన్నీటిని కార్చుదాం.

## III.కోయినోనియ అనగా పంచుకొనుట:

యెరూషలేమందున్న దేవాలయమందు  అపోస్తులుల బోధ యందును సహవాసమందును, రొట్టె విరచుట యందును మరియు ప్రార్థనల యందును స్థిరముగా ఎడతెగగ యుండిరి. క్రీస్తు నందు వారికున్న ఆకర్షణీయమైన ఐక్యతను సూచిస్తుంది. వారందరికీ కలసి ఉన్న లక్షణం ఏమిటనగా ఏసు, వారిని ఐక్యపరచు, పంచుకొను లక్షణం వారు భౌతికంగా కూడా  పరస్పరం ఎలా పంచుకున్నారో ఈ సంగతి తెలియజేస్తుంది. " విశ్వసించినవారందరు ఏకముగా కూడి తమకు కలిగినదంతయు సమష్టిగా ఉంచుకొనిరి. ఇదియగాక వారు తమ చరస్థిరాస్థులను అమ్మి అందరికిని వారి వారి అక్కర కొలది పెంచిపెట్టిరి. మరియు వారేక మనస్కులై ప్రతి దినము దేవాలయంలో తప్పక కూడు కొనుచు ఇంటింట రొట్టె విరచుచు, దేవుని స్తుతించుచు, ప్రజలందరి వలన దయపొందిన వారై......" "భూములైనను ఇండ్లయినను కలిగినవారందరు వాటిని అమ్మి, అమ్మిన వాటి వెల తెచ్చి అపోస్తులుల పాదముల యొద్ద పెట్టుచు వచ్చిరి. వారు ప్రతి వానికి వానివాని అక్కర కొలది పంచి పెట్టిరి. గనుక వారిలో ఎవనికిని కొదవలేక పోయెను." ఈ పంచుకొనుట అనునది "సహవాసం" లో ఒక భాగం, ఇంకా , ఈ నాటికీ మనకీ విధంగా ఉందా?

ఇక్కడ మనం పరిశీలించే నాల్గింటిలో ఒక లేఖన భాగము ఆత్మీయముగా పంచుకొనుటను గురించి తెల్పినప్పటికీ, అవి భౌతికంగా పంచుకొనుటను గురించి కూడా వర్తించే విషయాలు కూడా ఉన్నాయి. అపో.కా.లో లూకా వివరించిన విధంగా యెరుషలేంలో చాలా కష్టపరిస్థితిలో ఉన్న పరిశుద్ధులకు భౌతిక సహాయం చేసిన విషయంను గూర్చి మిగిలిన  లేఖన భాగములు వివరిస్తున్నాయి.

మన దినములలో మన సహవాసంలో ఆత్మీయంగా పంచుకొనుట గూర్చి ఆలోచించినప్పుడు, భౌతికమైన వాటిని పంచుకొనుట గూర్చి తరచుగా ఆలోచించుట అనునది సహవాసంలో ఒక భాగం.

"నీ ప్రేమను గూర్చియు, ప్రభువైన ఏసు ఎడలను సమస్త పరిశుద్ధుల ఎడలను నీకు కలిగియున్న విశ్వాసమును గూర్చియు నేను విని నా ప్రార్థనలయందు నీ నిమిత్తము విజ్ఞాపన చేయుచు, ఎల్లప్పుడు నా దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచూ క్రీస్తును బట్టి మీయందున్న ప్రతి శ్రేష్ఠమైన వరము విషయమై నీవు అనుభవ పూర్వకముగా ఎరుగుటవలన ఇతరులు నీ విశ్వాసమందు పాలివారగుట అనునది కార్యకారి కావలెనని వేడుకొనుచున్నాను." ఫిలేమోను 4-6వ. ఈ బానిస యొక్క యజమాని ఖచ్చితంగా మంచి సాక్ష్యం. బహుశా అతను మూమూలుగా బహిరంగంగా  తన యజమాని గూర్చి మరియు అతడు తన బానిసగా అయిన విధమును గూర్చి మాట్లాడాడు. అతని విశ్వాసం ఖచ్చితంగా అతని సహోదర ప్రేమను చూపించింది. ఆ పత్రికలో పౌలు ఒనేసీమును చూడాలో తెలిపాడు. పౌలు ఫిలేమోను నందు నమ్మకమును తన మాటల్లో వ్యక్తపరస్తూ "నేను చెప్పిన దాని కంటె నీవు ఎక్కువగా

చేతువని యెరిగి నా మాట విందువని నమ్మి నీకు వ్రాయుచున్నాను" అని 21వలో అన్నాడు. పౌలు ఫిలేమోనును పొగడుట కొరకు ఈ విధంగా వ్రాయడం లేదుకాని అతను తప్పడు అహంకారం కల్గియుండ కుండ, పౌలు చెప్పిన దానిని చేయుట కొరకు వ్రాశాడు. బహుశా పౌలుకు ఫిలేమోను యొక్క ప్రేమ, నమ్మకము గూర్చి తెల్సి ఉండవచ్చు మరియు పారిపోయి తిరిగివచ్చిన బానిస పట్ల ఎలా ప్రవర్తిస్తాడో కూడా అది చూపిస్తుందనీ తెల్సు, సమూహం అనగా ఏమిటో ఫిలేమోనుకు తెలసు - పంచుకొనుట.

ఫిలేమోను వలె మనమున్నామా? మన విశ్వాసం ఒకరినొకరు బలపరచుకునే విధంగా ఉందా? మనం పరస్పర విచారములను పంచుకోవాలి. మనం పరస్పర భావములను భరించాలి. అప్పుడప్పుడూ ఒకరికొరకు ఒకరు కనికరముతో కన్నీటిని కార్చాలి. ఆయనను బాగుగా ఎరిగిన మనము మన విశ్వాస అభివృద్ధి కొరకు పరస్పరం వాక్యం వినాలి. రోమా 8:28 యొక్క లేఖన ఆశావాదమును మనం ఒకరి కొకరం వినిపించాలి. మరియు భయంకర వైపరీత్యం సంభవించి, ఏదైనా అవయవం పోగొట్టుకొని, ప్రాణం చేత పట్టుకున్నప్పుడైనా సరే వాక్యం చెప్పడానికి సిగ్గుపడకూడదు. క్రీస్తు నందు మంచిని గూర్చిన మనకు తెల్సిన జ్ఞానమంతటినీ వివరించుటకు మన విశ్వాసమును మనకు నిజంగా కావాలి. అదృశ్యుడైన ప్రభుని యందు మనం విశ్వాసముంచుటకు, గ్రహించశక్యం కాని పరలోక గృహమును నిరీక్షించుటకు, వాక్యం ద్వారా, కార్యముల ద్వారా ఒకరినొకరు ప్రోత్సహించుకోవాలి.ఏదైనా తప్పుడు మార్గంగా కనబడినప్పుడు దాని కొరకు దారి నివ్వకూడదు. విశ్వాసమనునది నిరీక్షింపబడు వాటి యొక్క నిజ స్వరూపమును అదృశ్యమైనవి ఉన్నవనుటకు ఋజువైయున్నది. హెబ్రీ 11:1 విశ్వాసమనునది నమ్మకము, మరియు అంగీకారము. సహవాసంలో నుండుట అనగా ఈ లోకంలో ముఖ్యమైన, ఉపయోగకరమైన వస్తువులలో కొరతగా నున్న వాటిని పంచుకొనుట. "సహోదరులారా! మాసిదోనియా సంఘమునకు అను గ్రహింపబడియున్న దేవుని కృపను గూర్చి మీకు తెలియజేయుచున్నాను. ఏలాగనగా, వారు బహు శ్రమ వలన పరీక్షింపబడగా అత్యధికముగా సంతోషించిరి. మరియు వారు నిరుపేదలైనను వారి దాతృత్వము బహుగా విస్తరించెను. ఈ కృప విషయములోను, పరిశుద్ధుల కొరకైన పరిచర్య లోపాలు పొందు విషయములోను, మనంః పూర్వకముగా మమ్మును వేడుకొనుచు, వారు తమ సామర్ధ్యము కొలదియే గాక, సామర్ధ్యము కంటె ఎక్కువగాను తమంతట తామే యిచ్చిరని మీకు సాక్ష్యమిచ్చున్నాను. ఇదియుగాక మొదట ప్రభువునకును, దేవుని చిత్తము వలన మాకును తమ్మును తామే అప్పగించుకొనిరి. ఇంతగా చేయుదురని మేమనుకొనలేదు. " 2 కొరింధి 8:1-5 "మూడు లేఖన భాగములలో గుర్తుంచు కొనదగిన మొట్ట మొదటి విషయం మామూలుగా ఆలయంలో యిచ్చే చందాను గూర్చికాదని గుర్తించుకోవాలి. ఇది యెరూషలేములో భౌతికంగా నష్టపోయి, బాధపడుచున్న సహోదరుల కొరకు సమకూర్చబడిన దాని గూర్చి చెప్పబడింది. ఆయన రాజ్యంలో ఆయన పని చేయుటకు కానుకలను గూర్చి బోధించునప్పుడు ఈ లేఖ నములను లేక వీటిలో కొన్ని భాగములను వాడవచ్చును. ఇది సరియైన విధానం కానీ అసలు సందర్భం మాత్రం కష్టములో నున్న పరిశుద్ధులకు భౌతిక సహాయమందించుట అని గుర్తించుకొన వలెను. ఆశ్చర్యకరముగా కొంత మందికి యిది "కోయినాన్య" లో ఒక భాగమే పైన "భాగం తీసికొనుట" అని కోయినాన్య ఎలా అనువదించబడిందో గమనించండి. మాసి దోని యాలోని పేదలైన పరిశుద్ధులు యెరూషలేము లోని పేదలైన పరిశుద్ధులకు సహాయం చేయడం అనేది వివరింపబడుట చాల చక్కని విషయం. వారు సహోదరులు కనుక అది జరిగినది. యెరూషలేము లోని పేదల కివ్వడానికి మాసి దోనీయులకు చాలా కష్టమే అయింది. ఎందుకంటే పర్వత ప్రాంతమైన మాసిదోనియ చాల పేద ప్రదేశము. బహుశ అవి యింటి అవసరాల వంటివే గనుక అక్కడి వాళ్ళు ఎందుకివ్వలేరని కొంత మంది అడిగే వారుండవచ్చని ఊహించినట్లుయితే, యెరూషలేము వారికంటె మనకు వారెక్కువగా తెలియదు. ఎన్నడూ చూడని వారిని గూర్చి మనల్ని మనం నిందించుకో లేము గదా! దీనిని గూర్చి అలా పలికిన వారు కొందరున్నట్లయితే, దాని సాక్ష్యం వివాదాస్పదమైనది. గనుక వారు చివరికి త్వరగా మౌనం వహించారు. ఆసాక్ష్యమేమనగా "వారి అమితమైన సంతోషం, మరియు ......" వారికి వారు " ప్రభువుకు అర్పించుకొన్నారు. మరియు దేవుని చిత్త ప్రకారం మనకు కలిగినది ఎందుకు మనం యెరూషలేము వారికి సహాయంచేయాలి? వారు విశ్వాంలో మన సహోదరులు గనుక " సహవాసమును గూర్చి వారుబాగా యెరిగి యున్నారు. గనుక వారు దీనిలో భాగస్థులయ్యారు.

ఈ దినములలో సహోదరులకు సహాయం చేయకుండా స్వార్థంతో సాతాను యుక్తిలో మనం యెలా చిక్కుకుంటున్న మో సులభంగా చూడవచ్చు. ఇండియా లోని అనాధలను గూర్చి చూచేపని నిజానికి మేము చేయ వలసినది కాదు. వారు చాల దూరంలో వున్నారు. వారిని మేమెన్నడు చూడము. మాకు సహాయం చేయడానికి యిక్కడ పేదలు లేరా? ఒకే బాప్తీస్మ కార్యం ద్వారా వారితో మేమైక్య పరచబడి యున్నాము గనుక. "కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతుల లోనుండి ఏలాగు లేపబడెనో ఆలాగే మనమును నూతన జీవము పొందిన వారమై నడుచుకొను నట్లు మనము బాప్తీస్మము వలన మరణము లోపాలు పొందుటకై ఆ యనతో గూడ పాతి పెట్టబడితిమి. మరియు ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయన తో ఐక్యము గలవారమైన యెడల, ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్య మందును ఆయనతో ఐక్యము గలవారమై యుందుము. "రోమా 6:4-5 , C.L.C.I, మరియు B.E.L.C., సహోదరుల సంరక్షణలో ఇండియాలోని చిన్న బిడ్డలు మాతో గూడ ఒక్కటే ఎందుకు మేము ఇండియాకు సహాయం చేయాలి? విశ్వాసములో వారు మాసహోదరులు. సహోదరీలు ఉన్నారు. కనీసం మేము ఎరుగని వారికి ఎవరికో సహయము కొరకు మేము ఎలా బాధ్యత వహించగలము ? ఆ పేద పర్వత ప్రాంతమునకు, ఈ కూడిక స్థలము నుండి ఆ కూడిక స్థలమునకు అననది

ప్రశ్న కాదు. మనం సహాయం ఎలా చేయగలం అనేది ప్రశ్న. విషయమేమనగా " కొంచెము గా విత్తువాడు కొంచెముగా పంట కొయును, సమృద్ధిగా విత్తువాడు సమృద్ధిగా పంట కోయును........ అందరి విషయమును ఇంత ఔదార్యముగా ధర్మము చేసినందు చేతను ఈ పరిచర్య మూలముగా మీ యోగ్యత కనబడినందున వారు దేవుని మహిమ పరచుచున్నారు." 2 కొరింథి 9:6-13. నీవు ఏమి విత్తుదువో ఆ పంటనే కోయుదువు అను దానిలో సందేహము లేదు. యెరూసలేము సంఘమునకు సహవాసము యొక్క అర్థము బాగా తెలుసు, వారి మధ్య ఉన్న వారి అవసరతలో సంరక్షించారు. మామూలుగా వారికి కలిగి యున్న అన్నిటిలోను వారు విస్తారముగావిత్త యున్నారు. వారికి కలిగి యున్న సమిష్టి ధనమును అవసరతలోనున్న వారికి పంచి పెట్టారు. మరియు యిప్పుడు యెరూసలేము సంఘం మాసిదానియ, అకయ, మరియు రోమాల నుండి విస్తారముగా కోయుదురు. యోరూషలేములో కొందరు తడి గుడ్డల వంటివారు అంతవిస్తారముగా విత్తుట తెలివైన పనికాదని తలంచారు. అననీయ, సప్పీరా గూడ అటు వంటి వారే. కాలమే సరైన దానిని ఋజువు చేస్తుంది. నీళ్ళమీద వేయబడిన ఆహారము చాల దినముల తర్వాత కనబడును. కొరింథీయులకు ఒక వాగ్దానం చేయబడింది. "విస్తారమైన దయ చూపుట వలన అన్ని విషయములలోను మీరు ఆశీర్వదింప బడుదురు."

మన మధ్యలో ఎవరైన అత్యంత కష్టం లోవుండి, మనసహాయత అవసరమై ఉంటే అప్పుడేమిటీ విషయం? క్రీస్తు నందు మనం ఒక్కటే అను విషయంమీద ఆధారపడి మనం సహాయం చేయగలమా? మన శరీరము "ఎవరికి ఒకరు సహాయం చేస్తారులే" అంటుంది. సాంఘిక సంరక్షణ, అసమర్థుల సహాయం లేక సంరక్షణ బాధ్యతలు ప్రభుత్వము నుండి కలుగునని అను కొంటాము. కానీ ప్రభువు నందు మనం ఒక్కడే అయితే మనం సహాయం చేయాలని కోరుకోమా? రోమా 15:25-28 లో రోమీయులకు పౌలు సహవాసం గూర్చి వ్రాస్తూ "అయితే యిప్పుడే పరిశుద్ధుల కొరకు పరిచర్య చేయుచు యెరూష లేమునకు వెళ్ళు చున్నాను. ఏలయనగా యెరుషలేములోనున్న పరిశుద్ధులలో బీదలైన వారిని మిత్తము .............. నేను మీ పట్టణము మీదుగా స్పెయినునకు ప్రయాణము చేయను దేవుని ప్రజలు చేయు పనులలో యిది ఒక భాగమైతే, అనగా భౌతికమైన వస్తువులను సహోదరులంతా పంచుకొనుట, పరిశుద్ధులకొరకు సమకూర్చుట వంటి పనులలో ఎవరెవరు పాల్గొన్నారో చూడండి. అపోస్తలు డైన పౌలు యోరూషలేమునకు సమ కూర్చబడిన వస్తువులన్ని తీసికొని వచ్చాడు. ఆయన ఆజ్ఞలను ప్రచురించుపనిలో పౌలు చాల శ్రమ పడుచున్నాడు. అయిన్పటికి పౌలు బహుమతులను యోరూసలేముకు తీసుకువస్తున్నాడు. పౌలు దీనిని గూడ ఉదహరించి, తన పత్రికలలో ఈ విధముగా యిచ్చుటకు ప్రోత్సహిస్తూ వ్రాశాడు. ఇది మా సంఘంలో నిబిడీ కృతమైయున్న ఒక భాగము.

మరల మనము సహవాసమనునది జీవము ఉన్న క్రియాత్మకమైన కదలిక ఉన్న విషయమని చూశాము. ఇది ఒక మృత పత్రిక కాదు. ఎందుకంటే సువార్తను వికసింపజేస్తుంది. మరియు ఆ సువార్త జీవించునది క్రియాత్మకమైనది కదలుచున్నది. సహవాసమనునది జీవము లేని కదలలేనటు వంటిది కాదు. కానీ శక్తితో కూడినది. ఎందుకంటే క్రైస్తవుని జీవితములో క్రీస్తు ప్రేమ ఎంతో శక్తితో కూడిన ప్రభావము. ఆయనలో మనం విశ్వసిస్తున్నాము. మన పాపమును ఒప్పుకొనుచున్నాము. పరిశుద్ధుల కొరకు ప్రార్థించుచున్నాము. ప్రభుని బల్లలో పాలు పంచు కొనుచున్నాము. మరియు మన విశ్వాసమును, మరియు మన వస్తువులను పంచుకొనుచున్నాము.

ఈ మహిమకరమైన నిరీక్షణ ఈ దిశగా
మన ధైర్యము ఉజ్జీవ పరచును
ప్రతి ఒక్కడు ఆ దినము కొరకు
ఆశతో జీవించాలని కోరుతున్నాం.

## IV. భాగస్వామ్యం:

మన సహవాసం అనునది ఒక వ్యక్తిగల సంబంధముగా ఉండాలి.

పంచుకొనుట, ప్రభుని బల్ల, క్రీస్తు నందు ఐక్యత గుర్తున్నాయి. హాస్పిటల్‌లో ఎవరైనా ఉన్నారా? మరియు మనం వారి గూర్చి ప్రార్థించుట మర్చిపోయమా? ఎవరైనా ఒక సహోదరునికి ఆపరేషన్ విజయవంతంగా అయితే, హృదయంలో సంతోషించగలవారున్నారా? ఎవరు పాపం చేయకుండా ఉంటారు ? మరియుమనలో బాధ పడకుండా ఎవరు ఉంటారు ? మత్తయి 18వ అధ్యా. జ్ఞాపకం చేసికొనండి మనవత అను సముద్రంలో మనకు మనం ద్వీపములం కాదు. సువార్త నందు ఒకరికొకరం భాగస్తులం సహవాసం అనగా భాగస్వామ్యం. " మొదటి దినము నుండి ఇది వరకు సువార్త విషయములో మీరు నా పాలి వారై యుండుట చూచి, మీలో ఈ సత్క్రియ నారంభించిన వాడు ఏసుక్రీస్తు దినము వరకు దానిని కొనసాగించు నని రూఢిగా నమ్ముచున్నాను." ఫిలిప్పీ 1:3-5.

ప్రతి సంఘము ప్రభుని కొరకు పౌలుకు సహాయం చేయుట కొరకు ఆసియా మైనర్, మరియు గ్రీసు యొక్క ప్రయాణ కాలంలో కానుకలు పంపారో, లేదో మనకు తెలీదు వారు ఒక్కొక్కరు చేసినవి ఒక్కొక్క రీతిగా ఉండవచ్చు. తమ కానుకలతో వారిని బలపరచు విషయములలోను తమ ప్రార్థనలతో వారిని ఎత్తిపట్టు విషయములోను వారంతో ఒక్కటే వారు పౌలుతో భాగస్వాములు.

పౌలు కార్యములకు పునాది సిరియాలోని అంతియొకయ అని మనకు తెలుసు. అంతియొకయ నుండియే పౌలు మరియు బర్నబా పరిశుద్ధాత్మ చేత మొట్ట మొదటిగా పంపబడ్డారు. ఫిలిప్పీ సంఘం మాత్రం పౌలు యొక్క సహవాసంను నిక్కచ్చిగా పాటించారు. అక్కడ ఒక గొప్ప ధనవంతురాలైన స్త్రీ, ఆమె కుటుంబము మరియు చెరసాల నాయకుడు, అతని కుటుంబములతో సంఘము ప్రారంభమైనది. పౌలు, ఫిలిప్పీకి తన రెండవ యాత్రలో మాసి దోనియా లోని ఒక వ్యక్తి అక్కడికి రమ్మని సూచించు దర్శనము ద్వారా వెళ్ళెను. అని పౌలుకు ఒక ఒత్తిడితో కూడిన దర్శనం మరియు ఆ సంఘము మాసిదోనియాకు ప్రథమ ఫలము అయింది కూడా. పౌలు వారి మధ్య ఉన్నా, లేకపోయినా వారు బలపరచారు. సమయమొచ్చి వారు పౌలును బలపరిచారు. మరియు సువార్త పనిలో అతనితో భాగం పంచుకున్నారు. ఫిలిప్పీ 4:14-18. క్రీస్తు రక్తము చేత వారు దేవునిలో ఒక్కటిగా నుండుట మరియు ఆయన దయగల హస్తము క్రింద సంఘములో సహవాసం నందు ఐక్యంగా నుండుట ఎంత సంతోషం!

ప్రస్తుతం మనం కూడ భాగస్వాములం. ఎన్నోమైళ్ళ దూరంలో నున్న **NCLC, CLCI, BELL, JCLC** మరియు చాలా దూరంలో ఉన్న థాయ్‌లాండ్ వారికి మేం సహోదరులం. ఫిలిఫ్ఫీ వలె దేవుని సువార్త యని మేం సహాయం పంపాము, పంపిస్తున్నాము. దేవుని రాజ్యపని బాగా విస్తరించుట కొరకు చర్చ్ కార్యక్రమములు నిర్ణయించుట కొరకు ఎన్నికలు జరుపుటకు మా సంఘమునందు మేం భాగస్థులుగా ఉంటాం. దేవుని గృహం మంచి స్థితిలోను, పరిశుద్ధంగాను ఉంచుటకు కలసి పని చేయుటలో మేం భాగస్థులం. మా హృదయంలోను, చేతుల యందును ఆయన వాక్యమును ఒప్పించుటకు, గద్దించుటకు, ఆదరించుటకు మరియు సలహాలిచ్చుటకును కలిగియున్నాము. సంఘసహవాసము నందు మేం పూర్తి భాగస్తులమా, లేక సగము భాగస్తులమ లేక మౌన భాగస్తులమా? అని మమ్మల్ని మేమే ప్రశ్నించుకొనుచున్నాము.

మేం సంఘ సభ్యులుగా ఉండుటకు, ఆయన పనిలో భాగస్తుగా ఉండుటకు ఒక కంపెనీ లో వలె మే స్టాకు కొని ఉంచము. పరిశుద్ధాత్మ శక్తి ద్వారా మమ్మల్ని మార్చుట వలన మేము సంఘము నందు, సినడు నందు సహవాస సభ్యులమై యున్నాము. " కావున క్రీస్తునందు ఏ హెచ్చరిక యైనను, ప్రేమవలన ఆదరణయైనను, ఆత్మ యందు ఏ సహవాసమైనను, ఏ దయయైనను, వాత్సల్యమైనను ఉన్నయెడల మీరు ఏక మనస్కులగునట్లుగా ఏక ప్రేమ కలిగి, ఏక భావము గలవారుగా ఉండి, ఒక్కదానియందే మనస్సుంచుచూ నా సంతోషమును సంపూర్ణం చేయండి." ఫిలిప్పీ 2:1-2, మన మధ్య అద్భుతమైన సహవాసమును ఏర్పరచునది పరిశుద్ధాత్మయే. ఆయన మనలను మార్చి వాక్యం చేత ఒక్క హృదయంగా మార్చెను. సామరస్యమునకు బదులుగా క్రైస్తవ సంఘములు చిన్నా భిన్న మగుటను గూర్చి ఆలోచించండి. చాలా సంఘములలో విభిన్న బోధనలు, వాక్యమునకు విరుద్ధముగా సిద్ధాంత విబేధములను గూర్చి ఆలోచించండి. ప్రభుని బల్ల ప్రాథమికంగా మత పరమైన దానికన్నా సాంఘికమైనది. ప్రభుని బల్లకు బదులుగా సహవాసం చాలా మందికి పార్లిపారే పాత్రవలె ఉండును. ఆలోచించండి. అసూయ, విభేదము, దూషణల వలన మనం విడిపోకుండునట్లుగా మనం ఎంత ఆశీర్వదించబడ్డాం! దేవుని వాక్యమును ధ్యానించువారు మన మధ్య ఉండుటను బటి అత్యుత్సాహముతో గాక, మరీ కఠినంగానూ గాక, మరీ చులకనగాగాక, చక్కగా వివరించగలవారు మన మధ్య ఉండుట ఎంత ఆశీర్వాదకరం. మన కున్న పని పరిశుద్ధాత్ముడే చేయగలడు. ఆయన మనలోను, మన సంఘముతోను పని చేయుచున్నాడు. కనుక అది ఎంతో దీవెనకరమైన సహవాసం. ఒక్కరు దూరంగా వున్నా గమనించగలరు. మన సహవాసం ఆత్మకు చెందినది. ఇది సమాధాన బంధంతో కూడిన ఆత్మలో ఐక్యత "కాబట్టి మీరు సమాధానమను బధము చేత ఆత్మకలిగించు ఐక్యమును కాపాడు కొనుట యందు శ్రద్ధ కలిగినవారై, ప్రేమతో ఒకని నొకడు సహించుచు, మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘ శాంతముతో కూడిన ......... పరిమాణము చొప్పున కృపయియ్యబడెను." ఎఫెసి 4:1-7 మనకున్న ఆత్మలోని ఐక్యతను కొనసాగించుటకు ఆసక్తి కలిగి ఉన్నారా? మన సహవాసము అనగా మనం కలిసి పనిచేయుట. కట్టుట కొరకు మనం పని చేయాలి గానీ విడగొట్టుటకు కాదు. మన మధ్య వున్న వారి కందరికి మేలు చేయుట కొరకు మనకు దేవుడు అనేకములైన వరములను సామర్థ్యములను అనుగ్రహించి యున్నాడు. సంఘము ఎలా ఉండాలో అనుదాని గూర్చి ఎఫెసీయులకు పౌలు వివరిస్తూ మానవ శరీరమును ఉదహరించి నాడు శరీరమంతటికిని మేలు కరముగా ఉండునట్లు మన శరీరములోని అవయవములన్ని సహకరించుకొని పని చేయును. " ప్రేమ కలిగి సత్యము చెప్పుచు క్రీస్తువలే ఉండుటకు మనమన్ని విషయములలో ఎదుగుదుము. ఆయన శిరస్సై ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పని చేయు చుండగా ప్రతి కీలు వలన కలిగిన బలము చేత అతుకబడి ప్రేమ యందు తనకు క్షేమాభివృద్ధికలుగు నట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసికొను చున్నది." ఎఫెసి 4:15-16 మా చుట్టు ఉన్న మత విషయములను మేము సర్వే చేసినపుడు వాక్యము నందలి ఐక్యతతో మేము భాగస్థులమై యుండుటను కొనసాగించుట ఎంత అద్భుతమైన కృప!

మన ధ్యానంలో ఒక విషయము నిర్లక్ష్య పెట్టాము. ఏ ప్రాంతములో మేము ఘన పర్చబడవలసి వుందో అది యింకా మిగిలి వుంది. పరిశుద్ధాత్మ మనలను ఐక్యపరిస్తే, సాతాను విడగొట్టువాడు సాతానుకు చెల్లించ వలసింది మిగిలింది. వాడు అడ్డములను ఏర్పరచి మనం ఒకరికొకరం మరియు దేవుని నుండి వేరగునట్లు చేయు చున్నాడు. వాడు పాపం మరియు వేరు చేయుట అను విత్తనములను విత్తును. క్రైస్తవులు విడిపోవుచు కనబడుటకు కారణము సాతానే. వాడి యుక్తులు అనేక విధములుగా ఉన్నప్పటికి

ప్రమాదకరమైనవి. మన సహవాసంలో లోపములు కనుగొనునట్లుగా వాడు భయంకరదుర్భాషలు, అరువులు, పొగడ్తలు, గుసగుసలు, దూషలు వంటివి చేస్తాడు. నిన్ను ఒక మౌన భాగస్థుడుగా మాత్రమే ఉండునట్లుగా చేస్తాడు. అనగా భాగస్థులు ఎవరూ లేనట్లుగా చేస్తాడు. ఎవరైతే మనుష్యుల ముందు క్రీస్తును అంగీకరింతురో వారిని క్రీస్తు తండ్రి ముందు అంగీకరిచును. వాక్యమును గట్టిగా పట్టుకొనుట ద్వారాను, మన విశ్వాసమును దేవుని తోను, ఆయన పరిశుద్ధులతోను కొనసాగించుటకు వాక్యమును పోయుట ద్వారా మాత్రమే అది జరుగును. అప్పుడు సాతానును ఎదుర్కొనుటకును, వాడి దుష్టయుక్తులను పతనం చేయుటకు మనం శక్తివంతులమవుతాము.

**<u>Conclusion ముగింపు:</u>**

మనం యిప్పటి వరకు సహవాసమనునది ఎలా క్రియాశీలకమైనదో చూశాం. మొట్టమెదటిగా అది పరిశుద్ధమైన దేవునికి మరియు పాపియైన మానవునికి గల ఐక్యత, తనకు తాను దేవుడు చేసిన పని, దేవుని కుమారుని యందు విశ్వాసముంచుట. ఈ తిన్నని సంబంధము సమాంతర సంబధము తో కలిసినది. మనవలె విశ్వసించిన వారితో మనం ఐక్య పరచబడుట యేమన విశ్వాసం. ప్రభుని బల్లవద్ద దేవునితో మనకున్న ప్రత్యేకమైన సామీప్యం, అక్కడ మనం మోకరించినప్పుడు మనకున్న ఐక్యతను గూడ సూచిస్తుంది. విగ్రహములను విడచి, ముందుకు వచ్చి, సహవాసంలో భాగస్థుల మవుదాం. క్రీస్తునందు ఒక్కటిగా నుండి మన విశ్వాసమును ఒకరితో ఒకరు పంచు కుందాము. వాక్యమును బోధించుట ద్వారా ఒకరి కొకరం సహాయం చేసుకొందాము. సహవాసము నందు మన సహాయం మాటలకే పరిమితం కాదు. భౌతికంగా మనం ఒకరి కొకరం సహకరించు కోవడంలో భాగస్థులమవ్వాలి. పరిశుద్ధుల అవసరతలను మనం తీర్చాలి. పరిశుద్ధాత్మమనలను పిలుస్తున్నాడని, సమకూర్చు చున్నాడని, వెలిగించుచున్నాడని, పరిశుద్ధ పరస్తున్నాడని తెలిసికొని, భాగస్వామ్యులు గా పని చేయుచూ, సువార్తలో మనం జీవించాలి, మాట్లాడాలి, పనిచేయాలి.

ప్రభునైన యేసు క్రీస్తు యొక్క దయ, దేవుని యొక్క ప్రేమ, మరియు పరిశుద్ధాత్మ యొక్క సహవాసము మీ అందరితో నుండును గాక, కొరిం II 13:14

విచారం, కష్టం మరియు బాధ
పాపములన్నిటి నుండి మనం స్వతంత్రులమవుదాం.
పరిపూర్ణ ప్రేమ, స్నేహము
కలకాలము ఏలును గాక,
మనలను బంధించిన బంధము ఆశీర్వదింపబడును గాక.
ఆమేన్

D .కీనే.
పునరుత్థాన దినము, 1997,